# మేకార్తి దినపత్రిక

PRGI NO: TGTEL/25/A2356

శనివారం 30-05-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 268 | WWW.MEKARTHI DINAPATRIKA.COM



జర్నలిస్టులకు ఆహ్వానం

నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో

అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు

జర్నలిస్టులు కావలెను

సంప్రదించాల్సిన నెంబర్స్

9014726022,6302041083


# కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టిందెవరు?

## ఎన్టీఆర్ లేకుండానే నాయకులయ్యారా?: రేవంత్‌రెడ్డి

- »దేశం గర్వించదగిన నేత ఎన్టీఆర్ అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు
- »అంబేద్కర్, ఇందిరాగాంధీ, ఎన్టీఆర్‌ను జాతిరత్నాలుగా కొనియాడిన సీఎం
- »అమీర్‌పేట మైత్రీవనం సర్కిల్‌లో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ
- »కాంగ్రెస్ సీఎం అయినా ఎన్టీఆర్‌కు గౌరవం ఇవ్వడం గర్వకారణమన్న రేవంత్





హైదరాబాద్: దేశం గర్వించదగిన గొప్ప నేత ఎన్టీఆర్ అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎన్టీఆర్, ఇందిరాగాంధీ స్ఫూర్తితో తమ ప్రభుత్వం పాలన కొనసాగిస్తోందని చెప్పారు. తమకు ఇందిరాగాంధీ ఎంత ముఖ్యమో.. ఎన్టీఆర్ కూడా అంతే ముఖ్యమన్నారు. అమీర్‌పేట మైత్రీవనం సర్కిల్‌లో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

"దేశ చరిత్రను ఎవరూ చదవాలన్నా, స్ఫూర్తి పొందాలన్నా ముగ్గురు జాతిరత్నాలను స్మరించుకోవాలి. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, మాజీ సీఎం ఎన్టీఆర్ జాతిరత్నాలు. నిరంతరం వారి కీర్తి ప్రతిష్ఠలు, నిర్ణయాలను గుర్తుచేసుకోవాలి. అంబేద్కర్.. పురుషులతో సమానంగా మహిళలకు ఓటు హక్కు కల్పించారు. ఇందిరాగాంధీ.. భారత్‌ను ప్రపంచ దేశాల ముందు తలెత్తుకునేలా చేశారు. భూసంస్కరణలతో పేదలకు ఎంతో లబ్ధి చేకూర్చారు. తెలుగుజాతిలో స్ఫూర్తి నింపిన నేత ఎన్టీఆర్. బడుగు, బలహీనవర్గాల కోసం ఎన్నో కార్యక్రమాలు అమలు చేశారు. కాంగ్రెస్ సీఎం, పీసీసీ చీఫ్ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎలా ఆవిష్కరిస్తారని కొందరు ప్రశ్నిస్తున్నారు. కులమతాలు, ప్రాంతాలు, భాషలకు అతీతంగా దేశం గర్వించదగిన నాయకుడు ఎన్టీఆర్. అందుకే ఆయన విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డులో ఆవిష్కరించుకున్నాం. నాకు జీవితకాలం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకం. ఈ విషయంలో ఎవరు ఎలాంటి విమర్శలు చేసినా భయపడను. ఆనాడు ఇందిరాగాంధీ.. తెలంగాణ ప్రాంతం నుంచి పీవీ నరసింహారావు, మర్రి చెన్నారెడ్డి, వెంకటస్వామిలాంటి నేతలను అందించారు. ఎన్టీఆర్.. తెలంగాణ ప్రాంతానికి తుమ్మల నాగేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు, కడియం శ్రీహరి, దేవేందర్‌గౌడ్, మోత్కుపల్లి లాంటి నాయకులను అందించారు. కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది ఎవరు? ఎన్టీఆర్ నీడన బతికిన మీరు ఆయన్ను తక్కువ చేసి మాట్లాడటం సమంజసమా? ఎన్టీఆర్ లేకుండానే నాయకులయ్యారా? ఆయన ఆశీర్వాదంతోనే పాలితులుగా ఉన్న ఎంతో మంది పాలకులయ్యారు. గ్రామాల్లో పటేల్ పట్వారీ వ్యవస్థను ఎన్టీఆర్ రద్దు చేసి పేదలకు విముక్తి కల్పించారు. ఆయన పేరు పెట్టుకున్న కొందరు నకిలీలు కూడా రాజకీయాల్లో ఉన్నారు" అని రేవంత్ వ్యాఖ్యానించారు.

# ఎన్టీఆర్‌ది

## చెరిగిపోని సంతకం

### ఎక్స్ వేదికగా చిరంజీవి నివాళి



2లో

# జగన్.. ఈసారి మీకు ఆ ఛాన్స్ ఇవ్వం:



2లో

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు



అంతర్జాతీయ మార్కెట్‌లో బులియన్ ధరలు పడిపోవడం, డాలర్ బలపడటం వంటి కారణాలతో భారత మార్కెట్‌లో పసిడి ధరలు దిగివచ్చాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గుముఖం పడుతున్నట్టు వార్తలు వస్తున్న నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఈక్విటీ మార్కెట్లు, కరెన్సీ మార్కెట్లు పుంజుకుంటున్నాయి. దీంతో బంగారం, వెండి ధరలు దిగి వచ్చాయి. పేజి 2లో ▶



# పార్టీలో మహిళా నాయకత్వానికి ప్రోత్సాహం

**పార్టీలో ఎప్పటికప్పుడు సంస్కరణలకు శ్రీకారం**


**11లక్షల మంది మహానాడు కోసం రిజిస్టర్ చేశారు**

**మహానాడులో ఇష్టాగోష్టిగా మాట్లాడిన లోకేశ్**

11 లక్షల మంది పార్టీ క్యాడర్ హాజరై.. మహానాడు మరో సంచలన రికార్డు నమోదు చేసుకుందని టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ అటెండెన్స్‌లో వారంతా నమోదు చేయించుకున్నారని వివరించారు. గురువారం మహానాడులో మంత్రి లోకేశ్ ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్రంలోని నియోజకవర్గాల్లో ఇప్పటి నుంచే మహిళా నాయకత్వాన్ని తయారు చేస్తామన్నారు. పార్టీలో ఎప్పటికప్పుడు సంస్కరణలు తీసుకురావాల్సి ఉందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ కాలం నుంచి పార్టీలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. పదవీకాల పరిమితిని తీసుకు వచ్చింది తామేనని ఈ సందర్భంగా నారా లోకేశ్ గుర్తు చేశారు. ఎన్నికల గురించి కాదు.. సిద్ధాంతపరంగా తాము సంస్కరణలు తీసుకువస్తున్నామని చెప్పారు. గత మహానాడులో తాను ఆరు శాసనాలు గురించి చెప్పానని ఈ సందర్భంగా నారా లోకేశ్ గుర్తు చేశారు. ఇప్పుడు 'నా తెలుగుదేశం.. నా బాధ్యత' అని నిర్ణయం తీసుకున్నామన్నారు. పేజి 2లో ▶

# మద్యం కుంభకోణం కేసు..

## కొనసాగుతున్న విజయసాయిరెడ్డి విచారణ



హైదరాబాద్: వైకాపా హయాంలో జరిగిన ఏపీ మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఈడీ విచారణ కొనసాగుతోంది. బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయంలో ఐదు గంటలుగా అధికారులు ఆయన్ను విచారిస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే విజయసాయిరెడ్డి రెండుసార్లు విచారణకు హాజరయ్యారు. కుంభకోణానికి సంబంధించి జరిగిన విధాన నిర్ణయాలు, రహస్య ఆర్థిక లావాదేవీలపై ఆయన్ను ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. బ్యాంకు లావాదేవీలు, విజయసాయి అందించిన వివరాలపై అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది.

# దేశానికి ఆదర్శంగా ఫ్యూచర్ సిటీ



2లో..

**నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రులు**

**భవిష్యత్ అవసరాల దృష్ట్యా నగర నిర్మాణం**

**మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబుల వెల్లడి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా రూపుదిద్దుకుంటోందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గురువారం ఫ్యూచర్ సిటీలో నిర్మాణంలో ఉన్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయ భవనం, స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఫ్యూచర్ సిటీని అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తోందన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల

# సవాల్‌కు కట్టుబడండి

**డబ్బా ఇళ్లు కాదు..డబుల్ ఇళ్లు కట్టిన ఘనత మాది**

**పొంగులేటి సవావల్‌పై కెటిఆర్ ప్రతిసవాల్**



2లో..

# వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు.

రుద్రంగి, మే 29, మేకార్తి దినపత్రిక ప్రతినిధి :



రుద్రంగి గ్రామానికి చెందిన గడ్డం లావణ్య ,భర్త . గణేష్ , 40 సంవత్సరాలు ,కులం గంగపుత్ర ,అను ఆమె పోలీస్ స్టేషన్కు వచ్చి దరఖాస్తు ఇచ్చిన విషయం ఏమనగా తన భర్త అయినా గడ్డం గణేష్, తండ్రి. నడిపి రాజయ్య, వయసు 44 సంవత్సరాలు ,కులం గంగపుత్ర అను అతను మేస్త్రి పని చేసుకుని జీవిస్తాడు .తేదీ 27. 5. 20 26 రోజుల ఉదయం 11 గంటలకు వాళ్ల ఇంటి వద్ద నుండి బండి పై బయటికి వెళ్లి అప్పటినుండి ఇప్పటివరకు తిరిగి రాలేదని చుట్టుపక్కల ప్రాంతాల్లో బంధువుల ఇండ్లలో వెతికిన అతని జాడ దొరకలేదని ఫిర్యాదు చేయగా దీనిపై మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రుద్రంగి ఎస్ఐ గారు తెలపడం జరిగింది.

# గుర్తు తెలియని వ్యక్తులు జంతువుల కళేబారాలు పడవేసినారు

మేకార్తి దినపత్రిక : మే - 29 శుక్రవారం కోరుట్ల టౌన్ "రిపోర్టర్"సాంబార్ మహేష్

తేది:- 28-05-2026 న రాత్రి సుమారు 20:30 (8:30 రాత్రి) గంటలకు కొరుట్లలోని కపిల్ చిట్ ఫండ్ అఫీస్ ఎదురుగా ఉన్న ఎన్‌హెచ్-63 రహదారిపై గుర్తు తెలియని వ్యక్తులు జంతువుల కళేబరాలు పడవేసినారు. ఇట్టి సమాచారం అందుకున్న పోలిస్ వారు, మునిసిపల్ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని, మున్సిపల్ సిబ్బంది వెంటనే వాటిని తొలగించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టారు, గుర్తు తెలియని వ్యక్తులు బక్రీద్ పండుగ సందర్భంగా సామాజిక సామరస్యాన్ని భంగపరచే ఉద్దేశంతో ఈ చర్యకు పాల్పడినట్లు అనుమానించబడింది. వెంటనే సానిటరీ ఇన్స్పెక్టర్ వద్ద పిర్యాదు తీసుకోని ఫైర్ నమోదు చేయడం జరిగినది.వెంటనే స్పెషల్ టీం లను ఏర్పాటు చేసి సి సి టీవీ ఫుటేజ్ లను పరిశీలించి అట్టి వాహనం ను దాని వివరాలు తెలుసుకోవడం జరిగినది. అదే విధంగా ఆ వాహనాన్ని రాత్రే అదుపులోకి తీసుకోవడం జరిగినది. ఆ వాహనం యొక్క యజమాని,దానిని నడిపిన డ్రైవర్ ను అదుపులోకి తీసుకోని విచారణ చేపట్టడం జరిగినది అని కోరుట్ల ఎస్ ఐ చిరంజీవి తెలిపినారు.

# బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు, ఫలితాలపై ప్రకారం చేయాలి
- విద్యార్థుల నమోదు శాతం పెంచాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- బడిబాట 2026-27పై సన్నాహక సమావేశం



మేకార్తి దినపత్రిక,మే -29 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

బడిబాట కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.ఈ విద్యా సంవత్సరం 2026 - 27కు సంబంధించి బడి బాటపై విద్యా శాఖ, వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. బడి బాట లో భాగంగా ఈ నెల 14వ తేదీ నుంచి వచ్చే నెల జూన్ 19వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. వచ్చే నెల 3వ తేదీ నుంచి ఉపాధ్యాయులు ఇంటింటి సర్వే చేసి బడీడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలని, ఎవరైనా డ్రాప్ అవుట్ ఉంటే వారిని కూడా చేర్పించాలని పేర్కొన్నారు. జిల్లా సంక్షేమ అధికారి అంగన్వాడీ టీచర్ల సాయంతో అంగన్వాడి నుంచి ప్రతి విద్యార్థిని ప్రైమరీ స్కూల్ కు పంపాలని సూచించారు. అలాగే జిల్లా లేబర్ ఆఫీసర్ వర్క్ సైట్లలో ఎవరైనా బడి మానేసిన పిల్లలు ఉంటే వారిని బడికి పంపేలా చూడాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి బడీడు పిల్లలందరినీ బడిలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. విద్యార్థులకు ఉచిత యూనిఫామ్స్, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, మధ్యాహ్న భోజనం ఇస్తున్నామని వెల్లడించారు. ఈ సంవత్సరం నుంచి పిల్లలకు అల్పాహారం కూడా ప్రభుత్వం ఇవ్వనున్నదని తెలిపారు. సమావేశంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలో మహిళా నాయకత్వానికి ప్రోత్సాహం

మొదటిపేజీ తరువాయి

ఎవరైనా తన ప్రసంగం ముందు నా తెలుగుదేశం.. నా బాధ్యత అని చెప్పాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. ఆలోచించి అందుకు అనుగుణంగా తాము ముందుకు వెళ్లాల్సిఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌లాగా తాము ఏకపక్షంగా ఏకగ్రీవాలు చేసుకోమని చెప్పారు. తాము ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరిస్తామన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో స్థానిక ఎన్నికలలో నామినేషన్ల పేపర్లు లాక్కుని ఎలా వ్యవహరించారనేది అందరం చూశామన్నారు. అందుకనే ఆయన ఏకగ్రీవాలు చేస్తే ఊరుకోమన్నారని చెబుతున్నారని తెలిపారు. నాడు ఆయన చేశాడు కాబట్టే నేడు భయపడుతున్నారంటూ జగన్ వైఖరిని ఈ సందర్భంగా లోకేశ్ ఎండగట్టారు. డీఎస్సీ పరీక్షలు, నియామకాలు పూర్తయిన ఆరు నెలలు తర్వాత అందులో అక్రమాలు జరిగాయని జగన్ ఆరోపించడం ఏమిటని నారా లోకేశ్ సందేహం వ్యక్తం చేశారు. ఆయనకు ఇప్పుడు ట్యూబ్ లైట్ వెలిగినట్లుందంటూ వ్యంగ్యంగా అన్నారు. అప్పట్లోనే కోర్టులో డీఎస్సీపై జగన్ ఎన్నో కేసులు వేయించారని గుర్తు చేశారు. అన్ని పిటిషన్లను కోర్టు కొట్టివేసిందని.. కానీ మమ్మల్ని ఎక్కడా తప్పు పట్టలేదని నారా లోకేశ్ వివరించారు. ఈ అంశంపై దమ్ముంటే చర్చకు రావాలని జగన్‌కు తాను సవాల్ విసిరానని లోకేశ్ గుర్తు చేశారు. దీనిపై జగన్ స్పందిస్తే బాగుంటుందన్నారు. ఒక్క టీచర్ కానీ.. అధికారి కానీ డీఎస్సీపై ఫిర్యాదు చేయలేదని పేర్కొన్నారు. డీఎస్సీపై నాకు కానీ, ఏ అధికారికి గానీ ఒక్క రూపాయి అయినా ఇచ్చినట్లు నిరూపించాలని జగన్ పార్టీలోని నేతలను ఈ సందర్భంగా లోకేశ్ డిమాండ్ చేశారు. లెవన్ టీమ్ కెప్టెన్‌కు దమ్ముంటే నిరూపించాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు లోకేశ్ సూటిగా సవాల్ విసిరారు. జగన్.. ఆయన కుటుంబ చరిత్రను తవ్వి తీయించారన్నారు. రాజారెడ్డి చేసిన అరాచకాలు, బెరైటీస్ గనుల కోసం వాళ్లు ఎంతమందిని హత్య చేశారనేది జనానికి తెలియచేసిన ఘనత వైఎస్ జగన్‌దేనని ఈ సందర్భంగా నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. తాను వైఎస్ జగన్ కాదని.. ఆయన లాగా తన వద్ద గొడ్డలి లేదంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎంను ఉద్దేశించి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# దేశానికి ఆదర్శంగా ఫ్యూచర్ సిటీ

మొదటిపేజీ తరువాయి

విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు కేంద్రంగా స్కిల్ యూనివర్సిటీ నిలవబోతోందని చెప్పారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయం ద్వారా నగర అభివృద్ధి పనులకు మరింత వేగం చేకూరుతుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్కిల్ యూనివర్సిటీ శాశ్వత క్యాంపస్ పనులను తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు మంత్రులు ఆదేశాలు జారీ చేశారు. ఎఫ్‌సీడీఏ కార్యాలయం, స్కిల్ యూనివర్సిటీ పనులపై మార్గనిర్దేశర చేశారు. నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఆధునిక మౌలిక వసతులతో ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఫ్యూచర్ సిటీ దేశానికి తలమానికంగా నిలవడం ఖాయమని మంత్రులు స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల సవాల్‌కు కట్టుబడండి

సవాళ్లు చేయడం, పారిపోవడం కాంగ్రెస్ నేతలకు అలవాటేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదని.. డబుల్ బెడ్‌రూం ఇళ్లు లేని గ్రామాల్లో బీఆర్ఎస్ ఓట్లు అడగకూడదని ఇటీవల కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందించారు. ఆత్మగౌరవ గృహాలు కట్టిన ఆత్మగౌరవ పార్టీ మాది. స్వరాష్ట్రాన్ని సాధించాం.. స్వగృహ స్వప్నాలను సాకారం చేశాం. డబ్బా ఇళ్లు కాదు.. డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించాం. 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాకే ఓట్లు అడుగుతామని ఛాలెంజ్ చేసిన మంత్రికి మాట నిలబెట్టుకునే దమ్ముందా? శపథం చేయడం కాదు.. చేతనైతే చేసి చూపించాలి. 20 లక్షల గృహ ప్రవేశాలు చేయించాకే.. ఓట్లు అడుగుతాం అనే సవాల్‌కు కట్టుబడి ఉండాలి. హైదరాబాద్ నగరంలో లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించిన ఘనత మాది. రూ.70 వేలతో మేం అగ్గిపెట్టె ఇళ్లు కట్టలేదు. మేం కట్టిన ఒక్కో ఇల్లు.. 7 ఇందిరమ్మ ఇళ్లతో సమానం. వీకెండ్‌లో ప్రజలు ఇళ్లు కూల్చి వికృతానందం పొందుతున్నారు. రెండున్నరేళ్లలో నగరంలో కట్టిన ఇళ్లు ఎన్ని?పడగొట్టిన ఇళ్లు ఎన్ని?.. దీనిపై శ్వేతపత్రం ప్రకటించే ధైర్యం ఉందా? మీరెన్ని ప్రగల్భాలు పలికినా, డైవర్షన్ డ్రామాలు ఆడినా 420 హామీల ఎన్నికల మోసాన్ని ఎండగట్టకుండా వదిలిపెట్టం' అని కేటీఆర్ పేర్కొన్నారు.

# పూర్తి కావచ్చిన కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్

### ఇంటర్ సిటీ రైళ్ల తయారీ ఇక్కడే: అశ్వినీ వైష్ణవ్



కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్ పూర్తి కావొచ్చిందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. త్వరలో అక్కడ ఇంటర్ సిటీ రైళ్ల తయారీ ప్రారంభమవుతుందని చెప్పారు. కాజీపేట రైల్వే తయారీ యూనిట్‌పై అశ్వినీ వైష్ణవ్ కీలక సమీక్ష నిర్వహించారు. రానున్న ఐదేళ్లలో ఈ యూనిట్ 200 ఇంటర్‌సిటీ రైళ్లను తయారు చేస్తుందన్నారు. వీటిని దేశవ్యాప్తంగా స్వల్ప దూర ప్రయాణాల కోసం వినియోగించనున్నట్లు రైల్వే మంత్రి తెలిపారు. కొత్తగా అందుబాటులోకి వచ్చే ఇంటర్ సిటీ రైళ్లు ఆటోమేటిక్ డోర్ క్లోజింగ్, మెరుగైన వెంటిలేషన్‌తో రూపొందుతాయి. ప్రతి రైలులో 20 కోచ్‌లు ఉంటాయి. వీటిలో సురక్షితమైన కోచ్ డిజైన్, ఆధునిక సౌకర్యాలు అమర్చుతాం. ఈ రైళ్లు గంటకు 130 కి.మీ వేగంతో ప్రయాణించేలా రూపొందిస్తాం. వీటిలో రీజనరేటివ్ బ్రేకింగ్ కూడా ఉంటుంది. రైలు బ్రేకులు వేసినప్పుడు అది విద్యుత్ జనరేటర్‌గా మారి, పునరుత్పత్తి అయిన విద్యుత్‌ను తిరిగి గ్రిడ్‌లోకి పంపే అధునాతన పరిజ్ఞానంతో తయారు చేస్తున్నాం అని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

# ఎన్టీఆర్ అంటే పేదలకు భరోసా.. రైతుకు నేస్తం

మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని.. భవిష్యత్తులో సమర్థ నాయకత్వం ఉండేలా భవిష్యత్తు కార్యాచరణ చేపడుతున్నామని అన్నారు. నిన్నటి మహానాడులో జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు లోకేశ్ ప్రతిపాదించిన 33 శాతం రిజర్వేషన్‌ను మనమే ప్రారంభిద్దామని తెలిపారు. 33 శాతం రిజర్వేషన్లను మహిళలకు కల్పించాలని కేంద్రాన్ని మరోమారు కోరదామని అన్నారు. తెలుగు వెలుగుగా నిలిచిన స్వర్గీయ ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలనేది మన అందరి డిమాండ్ అని చెప్పారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు ఎన్టీఆర్ అని వ్యాఖ్యానించారు. తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా నిలిచిపోయారని ఉద్ఘాటించారు. సామాన్యుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. ప్రజల మనస్సుల్లో చిరస్మరణీయ స్థానం సంపాదించారన్నారు. తెలుగు ప్రజల ఐక్యత కోసం పనిచేసిన మహోన్నత నేత ఎన్టీఆర్ అని ఉద్ఘాటించారు. భారత రాజకీయ చరిత్రలో ఆయన సేవలు విశిష్టం, అపూర్వమని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజల మనోభావాలను గుర్తించి ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలని మహానాడు ఏకగ్రీవంగా తీర్మానిస్తోందని తెలిపారు. ఇది మనందరి ఆకాంక్ష, ప్రతీ తెలుగువారి కోరిక అని చెప్పారు. దేశరాజకీయాల్లో పెనుమార్పులకు నాంది పలికిన మహోన్నత నాయకుడికి భారతరత్న ఇవ్వాలని కేందప్రభుత్వాన్ని సీఎం చంద్రబాబు కోరారు.ఎన్టీఆర్ అంటే అన్నివర్గాలు ప్రేమించే నాయకుడని ప్రశంసించారు. సాధారణ ఉద్యోగిగా మొదలై, సినిమా స్టార్‌గా ఎదిగి, ప్రజల కోసం పార్టీ పెట్టి సీఎంగా ఎదగడం ఎన్టీఆర్‌కే సాధ్యమని కీర్తించారు. ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని ఎన్టీఆర్ ఎప్పుడూ వీడలేదని తెలిపారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అనేదే

ఎన్టీఆర్ సిద్ధాంతమని పేర్కొన్నారు. తెలుగు జాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా నిలిచిపోతారని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ జయంతి తెలుగువారందరికీ పండుగ రోజు అని తెలిపారు. సాధారణ ఉద్యోగిగా జీవితాన్ని ప్రారంభించి సినీ జీవితంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ఎదిగారని ప్రశంసించారు. ఎన్టీఆర్ మళ్లీ పుడితే తప్ప ఆయన క్రమశిక్షణ, ఆయన ఖ్యాతి మరెవరికీ సాధ్యం కాదని అన్నారు. ఆయన ఎక్కడ ఉన్నా తెలుగువారి ఆత్మగౌరవం కోసమే జీవించారని తెలిపారు. రైతుబిడ్డ నుంచి సినిమాల్లో శ్రీరామ, శ్రీకృష్ణ పాత్రల వరకూ, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా ఆయన చరిత్ర సృష్టించారని ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ పేరు తలుచుకుంటేనే పట్టుదల, ఆత్మవిశ్వాసం వస్తుందని చెప్పారు. ఆయన పేరు తలచుకుని సంకల్పం చేస్తే చాలు దానికి తిరుగు ఉండదన్నారు. దేశ రాజకీయాల్లో ఆయన లాంటి నాయకుడు మరొకరు లేరని.. ఆయన మొదట సబ్‌రిజిస్ట్రార్‌గా ఉద్యోగంలో చేరారని ప్రస్తావించారు. నీతి నిజాయితీతో ఆయన సినిమాల్లోకి వచ్చారని.. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే ముఖ్యమంత్రి అయ్యారని వ్యాఖ్యానించారు. ప్రాంతీయ పార్టీ అయిన తెలుగుదేశం దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించిందని.. కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటులో ముఖ్యపాత్ర పోషించిందని సీఎం చంద్రబాబు తెలిపారు.

# ఎన్టీఆర్‌ది చెరిగిపోని సంతకం

మొదటిపేజీ తరువాయి

ఎన్ని తరాలు మారినా మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు ప్రభావం చరిత్రలో ఎప్పటికీ చెరిగిపోదని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా చిరంజీవి ఘన నివాళులు అర్పించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'ఎన్ని తరాలు మారినా ఆ తారక రాముని ప్రభావం చరిత్రలో ఎప్పటికీ చెరిగిపోదు'.. తెరపై అనేక పాత్రలను సజీవంగా ఆవిష్కరించిన మహానటుడిగా.. ప్రజా జీవితంలో తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా.. అందరి హృదయాల్లో శాశ్వత స్థానాన్ని సంపాదించిన నందమూరి తారక రామారావు చిరస్మరణీయులు. ఇటీవల ఎన్టీఆర్ జాతీయ పురస్కారం నాకు లభించడం కూడా ఎంతో ప్రత్యేకమైన గౌరవంగా భావిస్తున్నాను. అది ఆయనపై నాకు ఉన్న గౌరవానికి మరింత విలువైన గుర్తింపుగా నిలిచిపోతుంది. ఆ మహనీయుని జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ..' అని రాసుకొచ్చారు.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

మొదటిపేజీ తరువాయి

గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం ఉదయం హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,56,060గా ఉంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.2230 మేర తగ్గింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,43,050గా ఉంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.2050 మేర తగ్గింది. రోవైపు వెండి ధరలు కూడా భారీ తగ్గుదల నమోదు చేశాయి. వెండి కిలోకు పదివేల రూపాయల మేర తగ్గింది. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.2,85,000గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2,75,000గా ఉంది. అలాగే చెన్నైలో కిలో వెండి ధర రూ.2,85,000గా, బెంగళూరులో రూ.2,75,000గా ఉంది.

# జగన్.. ఈసారి మీకు ఆ ఛాన్స్ ఇవ్వం:

మొదటిపేజీ తరువాయి

అమరావతి: జగన్ హయాంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. గత ప్రభుత్వ నిర్వాకంతో ఉన్నవాటినీ వెళ్లగొట్టారని విమర్శించారు. తెదేపా మహానాడులో ఆయన మాట్లాడారు.

"వైకాపా హయాంలో అన్న క్యాంటీన్లు తొలగించారు. పేదలు రూ.5కే కడుపునిండా తినే పథకాన్ని ఎత్తివేయొద్దని శాసనసభలో కోరినా వినిపించుకోలేదు. ఏ రాష్ట్రానికైనా పరిశ్రమల ద్వారానే ఆదాయం వస్తుంది. ఆ ఆదాయాన్ని పేదల సంక్షేమానికి ఖర్చు చేయొచ్చు. రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్ సీఎం చంద్రబాబు. 24 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో రూ.24లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. అమరావతి నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. పోలవరం ప్రాజెక్టును గాడిన పెట్టాం. ప్రజలు, ప్రాంతాల మధ్య జగన్ తగవులు పెట్టి 3 రాజధానులన్నారు. మూడు ప్రాంతాల్లోనూ వైకాపాకు ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టారు.

2014-19 మధ్య తెదేపా అధికారంలో ఉండగా జరిగిన అభివృద్ధి, సంక్షేమం గతంలో ఎప్పుడూ జరగలేదు. కానీ మనం చేసింది చెప్పుకోలేదు. వైకాపా అబద్ధాలను ప్రజలు నమ్మడంతో 2019లో మనకు నష్టం జరిగింది. జగన్.. ఈసారి మీకు ఆ ఛాన్స్ ఇవ్వం. చేసిన పనులు ప్రజలకు చెప్పి.. వారిని చైతన్యపరిచి ఈ రాష్ట్రంలో వైకాపాను పాతాళానికి పాతిపెడతాం" అని అచ్చెన్నాయుడు అన్నారు.

# కొనుగోళ్లు వేగంగా పూర్తి చేయాలి

**– అపరల్ పార్క్, గోదాములు, రైస్ మిల్లుల్లో అన్ లోడింగ్ వేగవంతంగా చేయాలి**
**– ధాన్యం తరలింపునకు సరిపడా వాహనాలు సమకూర్చాలి**
**– జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**– ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్**

మేకార్తి దినపత్రిక,మే -29 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ధాన్యం సేకరణ, అన్ లోడింగ్ వేగవంతం చేయడం, అపరల్ పార్క్, గోదాములు, రైస్ మిల్లుల్లో అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా, తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ శుక్రవారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో నిన్నటివరకు 2 లక్షల 33 వేల 758 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు వర్షం కారణంగా ధాన్యం తడవకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామనే భరోసా క్షేత్ర స్థాయిలో కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణలో మరింత వేగం పెంచాలని, అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతంగా సజావుగా పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో ఉన్న హమాలీలను ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేయడం కోసం అపరల్ పార్క్ కు తరలించాలని, తద్వారా వాహనాలు తొందరగా అన్ లోడింగ్ జరిగి అవసరమైన కేంద్రాలకు వాహనాలను పంపడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేసేలా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేయాలని అధికారులకు సూచించారు. వాహనాల కొరత లేకుండా సరైన పర్యవేక్షణ చేయాలని, సంబంధిత ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు సమకూర్చేలా చూడాలని సూచించారు. తుది దశలో ఉన్న కొనుగోలు కేంద్రాలకు వాహనాలను పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

# రంగు రంగు బ్రోచర్లతో విద్యార్థుల తల్లిదండ్రుల ను మోసం చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు-బి ఆర్ ఎస్వి

**– విద్యా అధికారి చర్యలు శూన్యం – పోతు అనిల్**

వేములవాడ, మే 29, మేకార్తి దినపత్రిక ప్రతినిధి



వేములవాడ నియోజకవర్గ బి ఆర్ ఎస్వి నాయకులు పోతు అనిల్ మాట్లాడుతూ రంగు రంగు బ్రోచార్లు తయారు చేసి ఐఐటి. ఇతర విద్యా బోధనలు అంటూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసంచేస్తున్నాయిని కనీస వసతులు కల్పించకుండా ఆకర్షనియమైనా పేర్లు పెట్టి అధిక ఫీజులు వసూలు చేస్తుంటే అధికారులకు కనిపించడం లేదాని విద్యను వ్యాపార ధోరణిలా చేస్తుంటే మండల విద్యా అధికారి మాత్రం ఒక్కనాడు పాఠశాలల పాపాన పోలేడు ప్రతి ప్రైవేట్ పాఠశాలలు ఫీజ్ బోర్డు ఉపాధ్యాల విద్యా అర్హతలు బోర్డులు ఉంటేనే పాఠశాలలకు పర్మిషన్ ఇవ్వాలిని కనీసం ఆట స్థలం లేకుండా వున్న పాఠశాలల పర్మిషన్ రద్దు చేయాలని మాట్లాడారు..

# హైకోర్టులకు సుప్రీంకోర్టు పలు కీలక మార్గదర్శకాలు జారీ!

మేకార్తి దినపత్రిక, మే 29 హైదరాబాద్



హైదరాబాద్: జస్టిస్ డిలేడ్,ఈజ్ జస్టిస్ డినైడ్, ఈ సూత్రాన్ని మరోసారి గుర్తు చేసింది సుప్రీం కోర్టు, ఈ క్రమంలో.. దేశవ్యాప్తంగా ఉన్న హైకోర్టులకు కీలక మార్గదర్శకాలు జారీ చేసింది, కేసుల విచారణ పూర్తయి, జడ్జిమెంట్ రిజర్వ్ చేసిన 3 నెలలలోపు ఖచ్చితంగా తీర్పు చెప్పాలని తేల్చి చెప్పింది. తీర్పుల వెల్లడిలో జరుగుతున్న ఆలస్యాన్ని అరికట్టేం దుకు రాజ్యాంగం ఇచ్చిన అధికారాన్ని ప్రయోగించింది, రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద తనకు సక్రమించిన అసాధారణ అధికారా లను ఉపయోగించి దేశంలోని అన్ని హైకో ర్టులకు కచ్చితంగా కట్టుబడి ఉండవల సిన పలు కీలక మార్గ దర్శకాలను సుప్రీం కోర్టు శుక్రవారం జారీ చేసింది.. బెయిల్ ఉత్తర్వులను వీలైనంత వరకు మరు సటి రోజే ప్రకటించాల ని, అదే రోజు జైలుకు పంపాలని ఆదేశించిం ది. బెయిల్ వచ్చిన అండర్ ట్రయల్ ఖైదీలను అదే రోజు లేదా?మరుసటి రోజు కల్లా విడుదల చేయాలని తెలిపింది. తీర్పు రిజర్వ్ చేసిన తేదీని హైకోర్టు వెబ్‌సైట్‌లో స్పష్టంగా ప్రదర్శించాలని అంది.కోర్టులో ముఖ్యాంశం ప్రకటించిన 7 రోజుల్లో గా పూర్తి కారణాలతో కూడిన తీర్పును అప్‌లోడ్ చేయాలని ఆదేశించింది. 30 రోజుల్లోగా తీర్పు కార ణాలను వెబ్‌సైట్‌లో పెట్టకపోతే.. ఆ కేసు ను వేరే కొత్త బెంచ్‌కు బదిలీ చేయవచ్చునని తెలిపింది,ఈ ఉత్తర్వులను అన్ని హైకోర్టులకు చెందిన ప్రధాన న్యాయమూర్తుల ముందు ఉంచా లని రిజిస్ట్రార్ జన రల్స్‌కు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆలస్యమైన తీర్పు అనేది న్యాయమే కాదని ధర్మాసనం అభిప్రాయ పడింది.

# సిరిసిల్లలో విషాదం.. బీ ఆర్ఎస్ కౌన్సిలర్ కాసర్ల పద్మ గుండెపోటుతో మృతి

రాజన్న సిరిసిల్ల, మే 28, మేకార్తి దినపత్రిక ప్రతినిధి



సిరిసిల్లలో విషాదం నెలకొంది. 27వ వార్డు కౌన్సిలర్ కాసర్ల పద్మ కన్నుమూశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె.. కరీంనగర్ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. గత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసి కాసర్ల పద్మ గెలుపొందారు. దీంతో కుటుంబసభ్యులు ఆమెను కరీంనగర్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతున్న సమయంలో గుండెపోటు రావడంతో ఆమె మరణించారు.

# వేములవాడ రూరల్ బిజెపి మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో SIR పై అవగాహన సదస్సు ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి

వేములవాడ రూరల్, మే 29, మేకార్తి దినపత్రిక ప్రతినిధి

వేములవాడ రూరల్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ూ×= ప్రోగ్రాం పై కార్యకర్తలకు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి గోపాటి సురేంద్ర రావు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో ఉన్న బోగస్ ఓట్లను గుర్తించి వాటిని తీసే విధంగా బూత్ అధ్యక్షులు దీూా2 లు ప్రతి ఒక బీజేపీ కార్యకర్త పని చేయాలని తెలిపారు. అనంతరం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం కారణంగా రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ వేములవాడ రూరల్ పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దారు గారి కార్యాలయన్నీ ముట్టడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు పరమేష్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు విషయమై తాసిల్దారు గారికి వినతి పత్రం ఇచ్చి 10 రోజులు పూర్తవుతున్న ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం బాధాకరమని వర్షాలు కురిసే పరిస్థితులు ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని లేనియెడల రాబోయే రోజులు బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు జంకె మధు సండే సారి మల్లికార్జున్ మండల ప్రధాన కార్యదర్శి



వనపర్తి పరశురాములు మండల ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య నల్ల వెంకటరెడ్డి లింగంపల్లి కిషోర్ జంగం వంశీ సామోజి గౌతమ్ కొత్తపల్లిగంగాధర్ సారా నర్సయ్య లింగంపల్లి రాజు లింగంపల్లి రవీందర్ నేదురి లక్ష్మణ్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# షోషల్ మీడియాలో జ్యోతిష్యం పేరుతో సైబర్ మోసాలు.. లక్షల్లో దోపిడీ!



మేకార్తి దినపత్రిక మే 28 ప్రతినిధి

ఆర్థిక కష్టాలు, కుటుంబ కలహాలు, వ్యాపార నష్టాలు వంటి సమస్యలతో సతమతమవుతున్న అమాయకులను లక్ష్యంగా చేసుకుని సైబర్ కేటుగాళ్లు ఆన్‌లైన్ జ్యోతిష్యం, తంత్ర సేవల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారు. సోషల్ మీడియాలో నకిలీ ఖాతాలు తెరిచి, ఆకర్షణీయమైన ప్రకటనలు ఇస్తున్నారు.సంప్రదించిన వారి నుంచి ముందుగా తక్కువ మొత్తంలో ఫీజు వసూలు చేసి, ఆ తర్వాత దోష నివారణ పేరుతో విడతల వారీగా లక్షలాది రూపాయలు దండుకుంటున్నారు.డబ్బులు ఇవ్వని వారిని వ్యక్తిగత వివరాలతో బ్లాక్‌మెయిల్ చేస్తూ వేధిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెలుగుచూసింది.

# జనగామ జిల్లా సర్పంచుల సంఘం కన్వీనర్ గా గోపగోని శ్రీధర్ గౌడ్.

**– గ్రామాలను అభివృద్ధి పరచాలి.**
**– రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ రెడ్డి.**

మేకార్తి దినపత్రిక మే 29 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



తెలంగాణ పంచాయతీ సర్పంచుల సంఘం, తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ లో జరిగిన రాష్ట్ర సర్వసభ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు అధ్యక్ష కార్యదర్శుల ఎన్నికల కొరకు జనగామ జిల్లా నుండి నర్మెట గ్రామ సర్పంచ్ గోపగోని శ్రీధర్ గౌడ్, ను తెలంగాణ పంచాయతీ సర్పంచుల సంఘం, రాష్ట్ర అధ్యక్షుడు, చింపుల సత్యనారాయణ రెడ్డి, జనగామ జిల్లా సర్పంచుల సంఘం కన్వీనర్ గా ఏకగ్రీవంగా నియమించడం జరిగినది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆమోదంతో సర్పంచులుగా ఎన్నికైన గ్రామ సర్పంచులు అందరూ చైతన్యవంతులై గ్రామాలను అభివృద్ధి పరచాలని అన్నారు, కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచుల సంఘం జనగామ జిల్లా కన్వీనర్ గోపగోని శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇంత మంచి గౌరవమైన బాధ్యతను అప్పగించిన రాష్ట్ర కమిటీకి జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలియపరుస్తూ తనతో ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన అన్ని జిల్లాల కన్వీనర్లకు శుభాకాంక్షలు తెలుపుతూ సర్పంచులమందరం సమన్వయంగా పనిచేస్తూ పార్టీలకు అతీతంగా ఏకమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి చట్టబద్ధంగా న్యాయబద్ధంగా మనకు రావలసిన నిధులను పథకాలను ప్రజలకు చేరవేస్తూ మన గ్రామాల అభివృద్ధి దిశగా ముందుకు సాగాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గంతో పాటు జనగామ జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో పాడి గేదె మృతి...

సిరిసిల్ల, మే 29, మేకార్తి దినపత్రిక ప్రతినిధి



సిరిసిల్ల లో గత రాత్రి రోజున గాలి దుమారానికి కరెంటు పోలు పడిపోయి సిరిసిల్ల డ్యాం కరగట్ట వద్దగల రైతు అంబేద్కర్ నగర్ నివాసి గడ్డం రాజు కి చెందిన బర్రెకు కరెంట్ షాక్ తగిలి మృతి చెందింది.బర్రె విలువ సుమారు 80,000 వరకు ఉంటుంది రైతు నష్టపోవడం జరిగింది అందువలన ప్రభుత్వం మరియు ఎన్ పి డి సి ల్ యాజమాన్యం ఆదుకోవాలని రైతు కోరుకుంటున్నాడు

# వివోఏల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తాం

**తెలంగాణ రాష్ట్ర రక్షణ సేనట టిఆర్ఎస్ ) నాయకులు.. సంఘీభావం**

మేకార్తి దినపత్రిక మే 29 గంభీరావుపేట మండల రిపోర్టర్



గంభీరావుపేట మండల కేంద్రంలో కొనసాగుతున్న నాలుగవ రోజు వివోఏల నిరసన దీక్షకు తెలంగాణ రాష్ట్ర రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా మండల ఇన్చార్జిలు కూర సురేష్, వరద సతీష్, సుధాకర్ శర్మ, సుమలత శర్మ సంఘీభావం తెలిపారు. వివోఏల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేం దుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మండల వివోఏ ల సంఘం నాయకులు సంతోష మాట్లాడుతూ, రూ. 20వేల వేతనం చెల్లించాలని, అర్హులైన వివో ఏ లను సీసీలుగా పదోన్నతి కల్పించాలని, ఆరోగ్య భీమా తో పాటు తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం వివో ఏ లకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు మమత,కార్యదర్శి కీర్తి, కోశాధికారి భారతి, సహాయ కార్యదర్శి, ఇస్లావత్ పద్మ, మంజుల రజిత మయూరి లక్ష్మి, శిరీష, సంతోష, మేర పద్మ , పద్మా రెడ్డి,మల్లీశ్వరి, నవీన పాల్గొన్నారు.

# మాదిగల్లో అక్షరాస్యతను పెంచడం కోసం 40 రోజులు గో టు విలేజ్ కార్యక్రమం

**- ఎస్సీ వర్గీకరణ ఫలాలను అందిపుచ్చుకొని విద్యా ఉద్యోగాల్లో ముందుకు రావాలి.**
**- జులై 7 న వీ=రూ ఆవిర్భవ దినోత్సవాన్ని మాదిగ జాతి పండుగగా జరుపుకోవాలి.**
**- మీ=రా జాతీయ నేత సిద్దిపేట జిల్లా ఇంచార్జి మంద కుమార్ మాదిగ.**

మేకార్తి దినపత్రిక మే 29 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

మాదిగ సామాజిక వర్గంలో డ్రాప్ అవుట్స్ ని తగ్గించి, విద్యా అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా మార్గనిర్దేశం చేసి అక్షరాస్యతను పెంపొందించడం కోసం వీ=రూ ఆధ్వర్యంలో నేటి నుండి జులై 5 వరకు 40 రోజుల పాటు గో టు విలేజ్ ప్రోగ్రాం చేపట్టినట్లు సిద్దిపేట జిల్లా ఇంచార్జి మంద కుమార్ మాదిగ తెలిపారు .సిద్దిపేట నియోజక వర్గం ఎంఆర్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ సంఘాల విస్తృత స్థాయి సమావేశం దీజీ= జిల్లా భవన్,లో జేరిపోతుల లక్ష్మణ మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొన్న మంద కుమార్ మాదిగ మాట్లాడుతూ " రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన ూజుజుజుూజ సర్వే నివేదికలో అక్షరాస్యతలో తీవ్రంగా వెనుకబడిన కులంగా మాదిగలు ఉన్నారని అన్నారు.అందువల్ల మాదిగలకు విద్యా యొక్క ప్రాముఖ్యతను వివరించి అక్షరాస్యతను పెంపొందించడం కోసం మంద కృష్ణ మాదిగ నిర్ణయం తీసుకొని ప్రతి గ్రామాల్లో చైతన్య సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.అందులో బాగానే గో టు విలేజ్ ప్రోగ్రాం చేపట్టినట్లు తెలిపారు.ప్రసుత్తం తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతున్నందున 9% రిజర్వేషన్ సదుపాయాలు మాదిగలు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఆర్థిక ఇబ్బందులూ, కుటుంబ సమస్యలు మొదలగు ఇబ్బందుల వల్ల మాదిగలు చదువులకు దూరం కావద్దు అని అన్నారు.అత్యంత పేదరికంలో ఉన్న మాదిగలు అభివృద్ధిలోకి రావాలంటే చదువు ఒక్కటే మార్గమని అన్నారు.ఉన్నత చదువుల కోసం అందుబాటులో ఉన్న అన్ని రకాల మార్గాలను ఉపయోగించుకుందాం అని అన్నారు. 30 ఏళ్ల పోరాటం చేసి సాధించిన వర్గీకరణ ఫలాలను అందుకొని ఉన్నత విద్యారంగంలో , ప్రభుత్వ ఉద్యోగాల్లో మాదిగ జాతి రాణించాలని పిలుపునిచ్చారు.మాదిగ జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్న వీ=రూ ఉద్యమం 32 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో నూతన జెండా



గద్దెలని నిర్మాణం చేసుకోవాలని కోరారు.జులై 7 న మాదిగ జాతి పండుగగా వీ=రూ జెండా పండుగ చేసుకోవాలని కోరారు.లను ఇంచార్జి లుగా నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా కో ఇంచార్జి మల్లిగారీ యాదగిరి మాదిగ, ఎంఆర్పీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి రాజు మాదిగ,ఎంట జిల్లా అధ్యక్షులు సామ్రాట్ ప్రకాష్,ఎంఎస్పీ జిల్లా నాయకులు,చుంచు రమేష్ మాదిగ,,కొలిమి మల్లేశం,చిన్నకోడూరు మండల అధ్యక్షులు మల్లిమరి రంగరాజ్యం మాదిగ ,ఎంఎస్పీ సిద్దిపేట రూరల్ మండల అధ్యక్షులు రామగాళ్ల ప్రసాద్ మాదిగ,ప్రేంకుమార్ మాదిగ ,రంజిత్,మాదిగ రాములు మాదిగ,మరియు దుబ్బాక నియోజక వర్గం మరియు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# దగ్ధమైన ఈత వనాలను పరిశీలించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్..

మేకార్తి దినపత్రిక : మే - 29 శుక్రవారం కోరుట్ల టౌన్ "రిపోర్టర్" సాంబార్ మహేష్

మెట్‌పల్లి మండలం మెట్ల చిట్టాపూర్, పెద్దాపూర్ గ్రామాలతో పాటు కోరుట్ల మండలం అయిలాపూర్, చిన్నమెట్‌పల్లి గ్రామాల్లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదాల్లో భారీ ఎత్తున ఈత వనాలు దగ్ధమవడంతో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పరిశీలించారు..ఈ సందర్భంగా దగ్ధమైన ఈత వనాలను పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్, అగ్ని ప్రమాదం వల్ల జరిగిన నష్టంపై బాధితులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు..ఎన్నో సంవత్సరాల శ్రమతో పెంచుకున్న ఈత చెట్లు అగ్నికి ఆహుతి కావడం బాధాకరమని, ఈ ఘటన వల్ల గౌడ కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని అన్నారు.ప్రభుత్వం పరంగా అందాల్సిన సహాయాన్ని అందించేలా సంబంధిత





అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నష్టపోయిన వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. ఈత వనాలు జీవనాధారంగా ఉన్న కుటుంబాలు ఆందోళన చెందవద్దని, తాను ఎల్లప్పుడూ వారి వెంటే ఉంటానని భరోసా ఇచ్చారు...అగ్ని ప్రమాదాలకు గల కారణాలను పూర్తిస్థాయిలో పరిశీలించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు..బాధితులకు అవసరమైన సహాయం అందించేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు.

# వరి కొయ్యలు కాలుస్తూ రైతు అస్వస్థతతో మృతి



మేకార్తి దినపత్రిక : మే - 29 శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా "రిపోర్టర్"సాంబార్ మహేష్ (వేములవాడ)

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన రైతు ఎలుక నారాయణ (60) సంవత్సరాలు గురువారం తన పొలంలో వరి కొయ్యలు కాలుస్తుండగా అకస్మాత్తుగా అస్వస్థతకు గురై మృతి చెందారు.స్థానికుల సమాచారం మేరకు, ఎండ తీవ్రత మధ్య కొయ్యలు కాల్చుతున్న సమయంలో మంటలు ఒక్కసారిగా చెలరేగడంతో ఊపిరాడక ఆయన కుప్పకూలారు. సమాచారం అందుకున్న ఇల్లంతకుంట పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పంట కోతల అనంతరం పొలంలో మిగిలిన కొయ్యలు కాలువడం వల్ల పొగ, వేడి ప్రభావంతో ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచించారు.

# ఘనంగా గౌరీ నేని నాగేశ్వరరావు కార్యదర్శికి సన్మానం

**గత 6 సంవత్సరాలనుండి మా గ్రామాల్లో ఒక కుటుంబ సభ్యునిగా మా గ్రామాన్ని అభివృద్ధి బాటలో పనిచేశాడు చేశాడని గ్రామస్తులు ప్రజలు**

మేకార్తి దినపత్రిక మే 28 ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని కొండాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహించిన మన గౌరినేని రాజేశ్వరరావు ఈ రోజు విధి నిర్వహణలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు వేరే గ్రామానికి బదిలీ అయితున సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు ఇన్ని రోజులు





మాతో ఉండి ఇప్పుడు మీరు వేరే చోటికి బదిలీ అవుతునదునా మాకు చాలా బాధగా ఉంది.ఇన్నాళ్లు మన ఊరికి ఎన్నో విధాలుగా సేవలు అందించినందుకు గాను ధన్యవాదాలు.మరుగున పడ్డ మా ఊరును ఒక తీరుకు తీసుకచిరు గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వ పథకాలకు ఎంతగానో కృషి చేశారు.గ్రామంలో నీటి సమస్య అధిగమించడానికి ఎంతగానో కృషి చేశారు.కరోనా కష్టాలలో కూడా ఊరు బాగోగు కోసం ఎంతో కష్టపడ్డారు.ఇంకా చెప్పుకుంట పోతే చాలా ఉన్నాయి ఇలాంటివి.మీరు బదిలీ అయిన చోట కూడా ఇలాగే అందరితో మమేకమయ్యు ప్రజలకు సేవలు అందించాలని. వీధి నిర్వహణలో భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాం కొండాపూర్ ప్రజలు,మరియు యువత.

# పద్మ భౌతిక కాయానికి నివాళులర్పించిన కేటీఆర్

**- సిరిసిల్ల 27వ వార్డు కౌన్సిలర్ కాసర్ల పద్మ మృతి**

మేకార్తి దినపత్రిక మే 29 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



అనారోగ్యంతో చికిత్స పొందుతూ గుండెపోటుతో కన్నుమూత. ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్‌గా విజయం కాసర్ల పద్మ మృతిపై బీఆర్ఎస్ శ్రేణుల్లో విషాదం పద్మ భౌతికకాయానికి నివాళులర్పించిన కేటీఆర్ పూలమాలలు వేసి పార్టీ జెండాతో నివాళి.కుటుంబ సభ్యులను పరామర్శించిన కేటీఆర్.ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్...

# వడ్లు జోకడం లేదని కాంటను ఎత్తుకెళ్లిన రైతులు

**- రైతులను ముప్పు తిప్పలు పెడుతున్న సెంటర్ నిర్వాహకుడు**

మేకార్తి దినపత్రిక మే 29 గన్నేరువరం మండల ప్రతినిధి బుర్ర కోటేష్ గౌడ్

గన్నేరువరం మండలం చాకలివానిపల్లె డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రంలో సెంటర్ నిర్వాహకులు వడ్లు తూకం వేయడంలో జాప్యం చేస్తున్నారని. తూకంలో కోతలు విధిస్తున్నారని ఆగ్రహించిన రైతులు శుక్రవారం తూకం కాంటను ఎత్తుకెళ్లి గ్రామపంచాయతీలో పెట్టారు. గ్రామం పంచాయతీ ముందు రైతులు నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి ధాన్యం తరలించి నెల రోజులు దాటిన కాంట పెడతలేరని మండిపడ్డారు. ఓవైపు వర్షాలు పడుతున్నాయని ఇంకెప్పుడు తూకం వేస్తారని, తూకం వేసిన బస్తాలను కాపాడేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తూకం వేసిన ధాన్యం మొలకెత్తి చెదలు పడుతున్నా సెంటర్ నిర్వాహకులు పట్టించుకోవడంలేదని, నిర్వాహకులకు పైసలు ఇచ్చి అనుకూలంగా ఉన్నవారికి వాళ్లు



జోకుతున్నారని ఆరోపించారు. వెంటనే ధాన్యం తరలించాలని రైతులు డిమాండ్ చేశారు.

# వేములవాడ పట్టణ అర్బన్ బీజేపీ శాఖ ల ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ పై అవగాహన సదస్సు ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి.

వేములవాడ ఆర్ సి, మే 29, మేకార్తి దినపత్రిక ప్రతినిధి :



వేములవాడ పట్టణ అర్బన్ బీజేపీ శాఖ ల ఆధ్వర్యంలో ా × = పై అవగాహన సదస్సు ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి సందర్భంగా ముందుగా స్థానిక పద్మశాలి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఎస్ ఐ ఆర్ అవగాహన సదస్సు కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం సర్ ప్రోగ్రామ్ అని ఈ కార్యక్రమం ద్వారా దేశంలో ఉన్న బోగస్ ఓట్లను ఏరివేయాడమే కాకుండా దేశ భవిష్యత్తు కోసం పునాదులు వేయబడుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అల్లాడి రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతి రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రోగ్రాం విజయవంతంగా నిర్వహిస్తున్న తరుణంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా ఒక ఓటర్కు పలుచోట్లలో ఉన్న ఓట్లను తొలగించడం ఓటుకు భద్రత కలిగించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త బూత్ అధ్యక్షులు అందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని మీమీ వార్డులో ఉన్న డబల్ ఓట్లను బోగస్ ఓట్లను గుర్తించేలా సహకరించాలని అన్నారు తదుపరి కార్యక్రమం అనంతరం రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడించిన బిజెపి అర్బన్ అధ్యక్షులు బుర్ర శేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత 15 రోజుల క్రితం ఎమ్మార్వోకు వినతిపత్రం ఇచిన్నప్పటిని ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం శోచనీయమన్నారు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో ఉండి పెట్రోల్ డీజిల్ రెట్లు పెరిగాయని ధర్నాలు చేయడం కాదు రైతుల కోసం కూడా ముందుండి కొట్లాడాలని హితవు త్వరితగతిన రైతులకు మేలు చేయకపోతే రానున్న రోజుల్లో అన్ని గమనిస్తున్న రాష్ట్ర ప్రజలు మీకు బుద్ధి చెబుతారని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి సంచి మహేష్ రాష్ట్ర నాయకులు ఎర్ర మహేష్ లింగంపల్లి శంకర్ ఏరెడ్డి రాజిరెడ్డి,మల్లేశం కౌన్సిలర్లు కొండ్లెపు చిన్న ముత్యం మంగళ శ్రీనివాస్ నాయకులు పిన్నింటి హనుమాన్లు ఏరెడ్డి రాజిరెడ్డి రేగుల శ్రీకాంత్ మామిళ్ళ లక్ష్మీరాజ్యం వివేక్ రెడ్డి , గుండెకర్ల లక్ష్మణ్,కట్కం శ్రీనివాస్ అన్నం నరసయ్య సంజీవ్ రెడ్డి బిల్లా కృష్ణారి నామాల శేఖర్ బాలు రాంబాబు వాసశీ మల్లేశంప్రశాంత్ రాము సగ్గు రాహుల్ యశ్వంత్ రంజిత్ రెడ్డి పట్టణ మరియు అర్బన్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం వేగవంతం చేయాలి

**– రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

మేకార్తి దినపత్రిక మే-29 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.ఎస్ఐఆర్--2026 ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, స్వచ్ఛమైన ఓటరు జాబితాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాదిగా ఉంటాయని అన్నారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బీ ఎల్ ఓ లు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ చేపడుతుండగా, ఓటర్లు కూడా ఎలక్షన్ కమిషన్ ఇంటిగ్రేటెడ్ నెట్‌వర్క్ ద్వారా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకునే సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు.కార్యక్రమంలో రెవెన్యూ, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాక్యలు చేస్తే ఖబర్ధార్ : తగరపు శ్రీనివాస్

మేకార్తి దినపత్రిక మే 29 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

హుస్నాబాద్ నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జ్ తగరపు శ్రీనివాస్ మాట్లాడుతూ, జర్నలిస్టులు, ప్రొఫెసర్లు, మేధావుల మరియు విశ్లేషకుల ముసుగులో ప్రొఫెసర్ నాగేశ్వర్ మరియు కొంతమంది వ్యక్తులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పైన ఉద్దేశపూర్వకంగా ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతూ, చేస్తున్న వ్యక్తిగత ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఈరోజు కి కూడా పవన్ కళ్యాణ్ గారు తెలంగాణా ప్రస్థావన వచ్చినప్పుడల్లా ఆంధ్రావాళ్ళు ఎంతో నేర్చుకోవాలని, వారిలో ఉన్న పోరాట పటిమ గురించి, అనేక సమావేశాల్లో ప్రస్తావించడం జరిగిందన్నారు. గద్దర్ అన్న అంటే ఎంతో గౌరవమని, తెలంగాణా భావాలు అంటే గౌరవమని, అనేక సందర్భాల్లో ఆయన గురించి ప్రస్తావించేవారని, గద్దర్ గారు కూడా తమ్ముడు పవన్ కళ్యాణ్ అంటూ ఆప్యాయతగా పలకరించే వారని అన్నారు. హైదరాబాద్ వరదల సమయంలో కూడా పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు అండగా నిలుస్తూ ?1 కోటి విరాళం, కరోనా సమయంలో కూడా తెలంగాణ ప్రభుత్వానికి 50లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారని అన్నారు. ఇటీవల కొండగట్టు అంజన్న దేవస్థానం అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు ద్వారా రూ. 35.19 కోట్లను మంజూరు చేయించారని అన్నారు. ఒక్క రూపాయి కూడా ఏనాడు, ఎవరికీ సాయం చేయని వ్యక్తులు ఆయన గురించి మాట్లాడం సిగ్గుచేటు అన్నారు. అధినేతని హైదరాబాద్ అడుగు పెట్టనీయమని మాట్లాడుతున్న వ్యక్తులారా, జనసేన పుట్టిందే తెలంగాణ గడ్డ మీదనేనని, ఆయన్ని ఆపే దమ్ము ఎవరికీ లేదని గుర్తు చేసారు. మేము పుట్టింది తెలంగాణ




గడ్డమీదేనని, వ్యక్తిగతంగా మాట్లాడగలమని, మా నాయకుడు మాకు సంస్కారం, ఓర్పుని నేర్పించాడని, మీలాగా దిగజారి మాట్లాడలేమని అన్నారు. ఇలాంటి విద్వేషాలు రెచ్చగొట్టేవారు సిగ్గుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల సంజీవ్, చిగురుమామిడి మండల ఇంచార్జ్ చిట్యాల సూరజ్, గంగారపు శ్రీకాంత్, కోడెం శ్రీకర్, అంబటి శ్రీకాంత్, తరిగొప్పుల సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కోత్తపల్లి గ్రామంలో గడ్డి మందు తాగి రైతు మృతి

మేకార్తి దినపత్రిక మే 29 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పాల్వంచఅశోక్ అనే రైతు గడ్డి మందు త్రాగి మృతి చెందినట్లు తెలిపారు పోలీసుల వివరాల ప్రకారం కొత్తపెల్లి గ్రామానికి చెందిన పాల్వంచ అశోక్ కు భార్య లావణ్య ఇద్దరు పిల్లలు కుమారుడు శ్రేయాన్ను (7)కూతురు ప్రణవి (9) ఉన్నారు, భార్య లావణ్య తెలిపిన వివరాల ప్రకారం నా భర్త వ్యవసాయం చేసుకుంటూ ఉండేవాడు బోరులో నీరు లేక పొలం ఎండిపోయి, ఈ మధ్యనే ఇందిరమ్మ ఇల్లు కట్టుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని, మానసికంగా ఆర్థికంగా ఇబ్బందులు అయినాయని, 20 తారీకు రోజున నా భర్త గడ్డి మందు తాగినాడని చికిత్స కొరకు ఎల్లారెడ్డిపేట హాస్పిటల్లో ఉంచామని శుక్రవారం రోజు మరణించారని తెలిపారు ఇట్టి విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# ప్రాణంతో మన మధ్య లేకున్నా సుప్రియ చిరంజీవి.!

**– జీవన్మృతి అవయవదానంతో పలువురికి పునర్జీవం..!**

మేకార్తి దినపత్రిక : మే కోరుట్ల (జగిత్యాల టౌన్) ప్రతినిధి



జగిత్యాలలో వివాహిత అవయవ దానం చేసి పలువురి జీవితాల్లో వెలుగులు ప్రసరించి మానవత్వం చాటుకున్నది. వివరాల్లోకి వెళితే మే 24న ఆదివారం జగిత్యాల పట్టణం హనుమాన్ వాడ కు చెందిన అక్కపెల్లి ప్రవీణ్ సతీమణి సుప్రియ (25) అనే మహిళ స్కూటీ బండి నడిపించడం నేర్చుకునే క్రమంలో బండి పై నుండి ప్రమాదవశాత్తు పడి తలకు బలమైన గాయాలు కాగా, చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. వైద్యులు మెరుగైన వైద్యం కోసం ఆమెను హైదరాబాదులోని యశోద హాస్పిటల్ కి తీసుకెళ్లాలని సూచించారు. గత మూడు రోజులుగా యశోద ఆసుపత్రిలో వెంటిలేటర్ పై ఉంచి వైద్యులు చికిత్స అందిస్తున్నారు కానీ ఆమె ఆరోగ్యం కుదుటపడక పోగా మరింత విషమంగా మారి బ్రెయిన్ డెడ్ (జీవన్మృతురాలు) అయిందని తాను తిరిగి కోల్కోవడం కష్టతరమని డాక్టర్లు నిర్ధారణ చేశారు. గత మూడు రోజులుగా మృత్యువు తో పోరాడిన సుప్రియ గతరాత్రి తుది శ్వాస విడిచారు. దీనితో ఆమె భర్త అక్కపెల్లి ప్రవీణ్, కుటుంబ సభ్యులు మహిళ అవయవాలను స్వచందంగా దానం చేయడానికి ముందుకు రావడంతో, ఆసుపత్రి వైద్యులు జీవన్ దాన్ ప్రతినిధులతో మాట్లాడి అవయవ దానం చేయడానికి కావాల్సిన ఏర్పాట్లు చేశారు. దీనితో సుప్రియ శరీరంలోని ప్రధాన అవయవాలైన గుండె, ఊపిరితిత్తులు, కళ్ళు, మూత్రపిండాలు, కాలేయం ను జీవన్ దాన్ ప్రతినిధులు సేకరించినట్లు తెలిసింది. అనంతరం వారు మృతురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఈ అవయవాలతో చాలా మంది జీవితాల్లో కొత్త వెలుగులు ప్రసరింపజేసిందని సుప్రియను కొనియాడారు. ఆమెకు భర్త ఇద్దరు కూతుర్లు తేజశ్రీ (6) సంవత్సరాలు , వైష్ణక (3) సంవత్సరాలు ఉన్నారు. అతి చిన్న వయసులో ఇద్దరు పిల్లలని వీడి అనంత లోకాలకు వెళ్లిన సుప్రియ ఉదంతం తెలిసిన ప్రతి ఒక్కరు ఒక వైపు కొనియాడుతుంటే, మరోవైపు కుటుంబ సభ్యులు, ప్రాంత ప్రజలు చిన్న పిల్లలను చూసి కన్నీటి పర్యంతమౌతున్నారు. ఇక మరికొందరు పట్టణ ప్రముఖులు సుప్రియ చిరంజీవిగా మిగిలిపోయిందని ప్రశంసిస్తున్నారు.

# ముస్తాబాద్ లో వి.వో .ఏ లకు మద్దతుగా

**– బిజెపి పార్టీ అధ్యక్షులు సౌల క్రాంతి కుమార్**



మేకార్తి దినపత్రిక, మే 29 ముస్తాబాద్

ముస్తాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో వివో ఏ లు లకు మద్దతుగా వారి యొక్క ఉద్యోగ భద్రత మరియు కనీస వేతనం 20,000 వంటి డిమాండ్ల కొరకు +ూ(58) ను సవరించి ావతీజూ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ ఆర్ పాలసీ అమలు చెయ్యాలి.మరియు గుర్తింపు పొందిన వి ఏ వోలు లను సిసి లు గా పదోన్నతి కల్పిస్తూ ఆరోగ్య భద్రత పట్ల బీమా సదుపాయం కల్పించాలనే నిరవదిక సమ్మె కు భారతీయ జనతా పార్టీ మండల శాఖ తరపున మద్దతు ఇవ్వడం జరిగింది

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి సర్పంచులు నక్క దాసరి రవీందర్ ం మెంగని శ్రీనివాస్,ఉప సర్పంచ్లు కోల కృష్ణ ం నక్కల రాజు ,మండల ప్రధాన కార్యదర్శి మహేశ్వరి గోపి, ం చిట్టినేని శ్రీనివాసరావు, పద్మ , వేణుగోపాల్, వరి వెంకటేష్, కార్తీక్, చిగురు వెంకన్న, బట్టు దీప, సాయి, వంశీ, తదితరులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువ చైతన్య దీపం ఫౌండేషన్ నూతన సభ్యత్వాలు విడుదల

మేకార్తి దినపత్రిక, మే 29 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా యువచైతన్య దీపం ఫౌండేషన్ లో నూతన మెంబర్ షిప్ (సభ్యత్వం) తీసుకున్న సిరిసిల్ల పట్టణానికి చెందిన కోడం రవి మరియు ఎలిగేటి వెంకటేశం గత కొంతకాలంగా యువచైతన్య దీపం ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలు జిల్లాలో వివిధ వాట్సాప్ గ్రూపుల్లో చూస్తున్నమని ఇటువంటి మంచి సేవా కార్యక్రమాలలో పాలు పంచుకుంటూ ఫౌండేషన్ విస్తరణలో భాగంగా ముందు ఉంటామని ఫౌండేషన్ నూతన సభ్యులు కోడం రవి ఎలిగేటి వెంకటేశం తెలియజేశారు సిరిసిల్ల పట్టణ ఫౌండేషన్ ఇన్చార్జి, గా కొడం రవి కార్యవర్గ సభ్యులుగా ఎలిగేటి వెంకటేశం ఈ సోమవారం జూన్ 1 తేదీన, పాత సభ్యుల సమక్షంలో ప్రకటిస్తామని, శేఖర్ సేనాపతి తెలియజేశారు టీమ్, శేఖర్ సేనాపతి



# వేములవాడ పట్టణ అర్బన్ బీజేపీ శాఖ ల ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ పై అవగాహన సదస్సు ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి.

వేములవాడ ఆర్ సి, మే 29, మేకార్తి దినపత్రిక ప్రతినిధి :

వేములవాడ పట్టణ అర్బన్ బీజేపీ శాఖ ల ఆధ్వర్యంలో ూ × = పై అవగాహన సదస్సు ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి సందర్భంగా ముందుగా స్థానిక పద్మశాలి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఎస్ ఐ ఆర్ అవగాహన సదస్సు కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం సర్ ప్రోగ్రామ్ అని ఈ కార్యక్రమం ద్వారా దేశంలో ఉన్న బోగస్ ఓట్లను ఏరివేయాడమే కాకుండా దేశ భవిష్యత్తు కోసం పునాదులు వేయబడుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అల్లాడి రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతి రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రోగ్రాం విజయవంతంగా నిర్వహిస్తున్న తరుణంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా ఒక ఓటర్కు పలుచోట్లలో ఉన్న ఓట్లను తొలగించడం ఓటుకు భద్రత కలిగించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త బూత్ అధ్యక్షులు అందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని మీమీ వార్డులో ఉన్న డబల్ ఓట్లను బోగస్ ఓట్లను గుర్తించేలా సహకరించాలని అన్నారు తదుపరి కార్యక్రమం అనంతరం రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడించిన బిజెపి అర్బన్ అధ్యక్షులు బుర్ర శేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత 15 రోజుల క్రితం ఎమ్మార్వోకు వినతిపత్రం ఇచిన్నప్పటిని ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం శోచనీయమన్నారు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో ఉండి పెట్రోల్ డీజిల్ రెట్లు పెరిగాయని ధర్నాలు చేయడం కాదు రైతుల కోసం కూడా ముందుండి కొట్లాడాలని హితవు త్వరితగతిన రైతులకు మేలు చేయకపోతే రానున్న రోజుల్లో అన్ని గమనిస్తున్న రాష్ట్ర ప్రజలు మీకు బుద్ధి చెబుతారని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి



సంచి మహేష్ రాష్ట్ర నాయకులు ఎర్ర మహేష్ లింగంపల్లి శంకర్ ఏరెడ్డి రాజిరెడ్డి,మల్లేశం కౌన్సిలర్లు కొండ్లెపు చిన్న ముత్యం మంగళ శ్రీనివాస్ నాయకులు పిన్నింటి హనుమాన్లు ఏరెడ్డి రాజిరెడ్డి రేగుల శ్రీకాంత్ మామిళ్ళ లక్ష్మీరాజ్యం వివేక్ రెడ్డి , గుండెకర్ల లక్ష్మణ్,కట్కం శ్రీనివాస్ అన్నం నరసయ్య సంజీవ్ రెడ్డి బిల్లా కృష్ణారి నామాల శేఖర్ బాలు రాంబాబు వాసశీ మల్లేశంప్రశాంత్ రాము సగ్గు రాహుల్ యశ్వంత్ రంజిత్ రెడ్డి పట్టణ మరియు అర్బన్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# జూన్ 1న డీకే ప్రమాణస్వీకారం..

**– సిద్ధరామయ్య తనయుడికి డిప్యూటీ సీఎం!**



మేకార్తి దినపత్రిక మే న్యూఢిల్లీ

న్యూఢిల్లీ: కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజీనామాతో డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టనుండటం ఖాయమైంది. నాయకత్వ మార్పు నేపథ్యంలో తన కుమారుడు, ఎమ్మెల్యే యతీంద్ర సిద్ధరామయ్యకు ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని పార్టీ అధిష్ఠానాన్ని సిద్ధరామయ్య కోరినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. కీలకమైన సీఎల్పీ నేత ఎన్నిక శనివారంనాడు జరుగనుంది. సీఎల్పీ నేతగా డీకే ఎన్నికైన అనంతరం ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. జూన్ 1న డీకే సర్కార్ ప్రమాణస్వీకారం చేయనుంది. అంతవరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య కొనసాగుతారు. కాగా, మంత్రివర్గ కూర్పుపై ఢిల్లీలో సిద్ధరామయ్య, డీకే పార్టీ అధిష్ఠానంతో వరుస సమావేశాలు జరుపుతున్నారు. ఈ సమావేశంలో సిద్ధరామయ్య తన డిమాండ్లను అధిష్ఠానం ముందుంచినట్టు చెబుతున్నారు. యతీంద్ర సిద్ధరామయ్యకు ఉపముఖ్యమంత్రి పదవిని సిద్ధరామయ్య ఆశిస్తున్నారు. దీనితో పాటు కాంగ్రెస్ సీనియర్ నేతలు కేజే జార్జి, జి.పరమేశ్వరలకు క్యాబినెట్‌లో చేటు కల్పించాలని సిద్ధరామయ్య కోరినట్టు తెలుస్తోంది. ఆ ఇద్దరూ కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కేపీసీసీ) అధ్యక్ష పదవిని ఆశించడం లేదని ఆయన వివరించినట్టు తెలిసింది.

### రేపు సీఎల్పీ సమావేశం

కాగా, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం శనివారంనాడు జరుగునున్నట్టు మీడియాతో మాట్లాడుతూ శివకుమార్ తెలిపారు. కేంద్ర నాయకులు వస్తున్నారని, పార్టీ ఎమ్మెల్యేలంతా బెంగళూరులోనే ఉండాల్సిందని కోరామని ఆయన చెప్పారు.

### ఖర్గేను కలిసిన సిద్ధరామయ్య

మరోవైపు, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను ఆయన నివాసంలో సిద్ధరామయ్య కలిసారు. కర్ణాటక మంత్రులు ప్రియాంక్ ఖర్గే, కేసీ జార్జ్, యతీంద్ర సిద్ధరామయ్య ఆయన వెంట ఖర్గేను కలిసిన వారిలో ఉన్నారు. దీనికి మందు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, విపక్ష నేత రాహుల్ గాంధీని 10 జన్‌పథ్‌లో సిద్ధరామయ్య కలిసారు. మర్యాదపూర్వకంగానే కేంద్ర నేతలను సిద్ధరామయ్య కలిసినట్టు కర్ణాటక కాంగ్రెస్ ఇన్‌చార్జి రణ్‌దీప్ సూర్జేవాలా తెలిపారు. కాంగ్రెస్ అధిష్ఠానం సూచనల మేరకు సిద్ధరామయ్య తన పదవికి గురువారంనాడు రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను ఆమోదించేందుకు, మంత్రిమండలిని రద్దు చేసేందుకు గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ లాంఛనంగా అంగీకరించారు. అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేంత వరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాల్సిందిగా సిద్ధరామయ్యకు గవర్నర్ సూచించారు..

# పెట్రోల్ బంకుల్లో కొత్త మార్పులు.. ఆ ఇంధనం కూడా అందుబాటులోకి.. కేంద్రం నిర్ణయం

మేకార్తి దినపత్రిక మే ప్రతినిధి

ఇంధన దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు, దేశంలో ఇంధన నిల్వలను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్ పంపుల్లో కొత్త పెట్రోలియం ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురానుంది. పెట్రోల్ బంకుల్లో ఇథనాల్ మిశ్రమ పెట్రోల్‌ను ప్రవేశపెట్టనుంది. వాహనం రకాన్ని బట్టి వివిధ రకాల ఇథనాల్ మిశ్రమ పెట్రోల్ బ్రాండ్లను తీసుకానుంది. ఈ20, ఈ22, ఈ25, ఈ30 వంటి అనేక ఇథనాల్ మిశ్రమ పెట్రోల్ బ్రాండ్‌లను తీసుకురావాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. ముడి చమురు దిగుమతులకు సంబంధించి ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించడం, స్వచ్ఛమైన ఇంధనాన్ని ప్రోత్సహించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ప్రభుత్వ రంగ చమురు సంస్థలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియంలతో పాటు ప్రైవేట్ కంపెనీలైన జియో–బిపి, నయారా ఎనర్జీ, షెల్ కంపెనీలు అవసరమైన మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని అధికారులకు కేంద్రం ఆదేశాలు కూడా జారీ చేసింది.

### పెట్రోల్ బంకుల వద్ద ప్రత్యేక లేబుల్





ఇథనాల్ కలిపిన పెట్రోల్‌ను గుర్తించేందుకు పెట్రోల్ బంకుల వద్ద ప్రత్యేక లేబుల్ ఇస్తారు. అలాగే ఇంధనానికి కలిపిన ఇథనాల్ పరిమాణాన్ని డిస్పెన్సర్ స్పష్టంగా సూచిస్తుంది. దీంతో వినియోగదారులు తమ వాహనానికి అవసరమైన సరైన రకాన్ని ఎంచుకోవచ్చు. ప్రస్తుతం దేశంలోని చాలా పెట్రోల్ పంపులలో ఈ20 పెట్రోల్ అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. దేశంలో ఇథనాల్ ఉత్పత్తి ఇప్పుడు ఎక్కువగా ఉంది. భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద చమురు వినియోగదారుగా ఉండగా.. అధిక భాగాన్ని విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, ముడి చమురు ధరల పెరుగుదల క్రమంలో ఇథనాల్‌ను ప్రత్యామ్నాయ మార్గంగా ప్రభుత్వం భావిస్తోంది. ఇథనాల్ కార్బన్ ఉద్గారాలను కూడా గణనీయంగా తగ్గించింది. ఇక మైలేజ్, ఇంజిన్ విషయానికికొస్తే.. అధిక ఇథనాల్ శాతం ఉన్న పెట్రోల్ వాడితే మైలేజ్, ఇంజిన్ పనితీరు నెమ్మదిస్తుందనే ఆందోళనలు ఉన్నాయి. అయినప్పటికీ ఈ20 వంటి ఇంధనాలు వాహనం పికప్‌ను మెరుగుపరుస్తాయని, మైలేజ్‌పై పెద్దగా ప్రభావం చూపవని ప్రభుత్వం చెబుతోంది. బ్రెజిల్‌లో మాదిరిగా భవిష్యత్తులో భారతదేశంలోని వినియోగదారులు తమ అవసరాలకు తగినట్లుగా వివిధ ఇథనాల్ మిశ్రమాలతో కూడిన పెట్రోల్‌ను ఎంచుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

### తగ్గనున్న దిగుమతులు

పెట్రోల్‌పై ఆధారపటాన్ని తగ్గించడం వల్ల దిగుమతి చేసుకోవడం తగ్గుతుంది. దీని వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా లాభం జరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితుల క్రమంలో ఎలాంటి ఇబ్బందులు కర్షీడా ఉండవు. ముడి చమురు ధరలు పెరిగినా భారత్‌పై దాని ప్రభావం తక్కువగా ఉంటుంది. దీంతో పెట్రోల్, డీజిల్‌కు ప్రత్యామ్నాయ మార్గాల కోసం ప్రభుత్వం అన్వేషిస్తోంది....

# అమరుల త్యాగాలను మరువం

**– అమరుల కుటుంబాలకు సర్కార్ అండగా నిలుసుంది..**

**– మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.**

**– మోత్కూర్ లో మహిళ కమీషన్ సభ్యులు శంకరమ్మ, శ్వేతలకు ఆత్మీయ సన్మానం..**

**– హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

మేకార్తి దినపత్రిక.నల్గొండ/ మోత్కూర్:

ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలు మరువమని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళ కమీషన్ సభ్యులు ఎన్నికైన కాసోజు శంకరమ్మ, చిట్యాల శ్వేతలకు శు క్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. ఈసందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధిస్తే యువతకు ఉద్యోగాలు రావడంతో పాటు తెలంగాణలోని అన్ని వర్గాలకు ప్రజలకు మేలు జరుగుతుందని భావించి అనేక మంది స్వరాష్ట్రం కోసం ప్రాణాలను త్యాగం చేశారని అన్నారు. తొలిదశ తెలంగాణ ఉద్యమంలో వీర నారి చాకలి అయిలమ్మ, మలి దశ తెలంగాణ ఉద్యమంలో అమరుడు శ్రీకాంత చారీ ప్రాణాలు త్యాగం చేశారని మంత్రి గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాడితే తెలంగాణ రాష్టంలో అమరులైన వారి కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని మంత్రి అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గద్దర్, అందెశ్రీ తో పాటు పలువురికి ప్రభుత్వం పారితోషకం అందించినట్లు మంత్రి అడ్లూరి తెలిపారు.తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ



కడుపు కోత తీర్చాలని శంకరమ్మ గారికి మహిళ కమీషన్ సభ్యురాలిగా నియమించడంతో పాటు తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవరించిన చాకలి అయిలమ్మ వారసురాలు శ్వేత గారిని మహిళ కమీషన్ సభ్యులుగా ప్రభుత్వం నియమించిందని మంత్రి అడ్లూరి తెలిపారు. కొత్తగా మహిళ కమీషన్ సభ్యులుగా ఎన్నికైన ఇద్దరు రాష్ట్రంలోని మహిళల సమస్యల పరిష్కరానికి కృషి చేయాలని మంత్రి అడ్లూరి కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి మాటలను నిలబెట్టుకోవడానికి ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి అన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మరియు బీసీ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యాను అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రతి నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రెటేడ్ స్కూల్ నిర్మాణం చేస్తున్నారని మంత్రి అన్నారు. పేద విద్యార్థుల సంక్షేమాన్ని ప్రభుత్వం దృషిలో పెట్టుకొని నాణ్యమైన విద్యాను అందించడంతో పాటు పౌష్టిక ఆహారం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. సర్కార్ విద్యాను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువులో రాణించాలని మంత్రి అడ్లూరి పిలుపునిచ్చారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com